RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 317

మంగళవారం
నవంబర్ 25, 2025

పేజీలు : 6
వెల : రూ.3-00



నేడు పండుగ వాతావరణంలో వడ్డీ లేని రుణాల పంపిణీ

4లో..

# రూ.300 కోట్లు..

- వడ్డీ లేని రుణాల పంపిణీకి..
- నేడు డిస్ట్రిబ్యూషన్: డిప్యూటీ సీఎం భట్టి




**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మహిళా ఉన్నతి- తెలంగాణ ప్రగతి కింద ఇందిరమ్మ చీరల పంపిణీ పురోగతి, రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో వడ్డీలేని రుణాల పంపిణీ అంశంపై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, సి.ఎస్ రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సోమవారం సమీక్షించారు. రాష్ట్రంలోని 3 లక్షలా 50 మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 300.40 కోట్ల వడ్డీలేని రుణాలను మంగళవారం పంపిణీ చేయనున్నట్టు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు.

**- నేరుగా బ్యాంకు ఖాతాల్లో క్రెడిట్**

రాష్ట్ర పంచాయతీ రాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ములుగు జిల్లా నుంచి, జిల్లా నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో మూడవ విడత వడ్డీ లేని రుణాలను 25 వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు తప్పక హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ చేస్తున్న ఈ వడ్డీ లేని రుణాలతో మహిళల్లో ఒక ధైర్యం, నమ్మకం, ఆత్మ విశ్వాసం ఏర్పడిందని అన్నారు. ఈ వడ్డీ లేని రుణాల మొత్తం నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలో జమ అవుతున్నందున ఎవరెవరికి ఎంత మొత్తం అందిందో సభ్యులకు స్పష్టంగా తెలియ చేయాలని సూచించారు.




**- మహిళల్లో 'ఇందిరమ్మ చీరల' సంతోషం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమ అద్భుతంగా సాగుతోందని, ఈ చీరల నాణ్యత, డిజైన్ల పట్ల మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తమకి నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. నాణ్యమైన చీరలను అందించడంతో పాటు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలను కూడా అందించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, జిల్లాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీని వేగవంతంగా పంపిణీ చేయడంపట్ల జిల్లా కలెక్టర్లను అభినందించారు. త్వరిత గతిన ఈ చీరలను పూర్తిగా పంపిణీ చేయాలనీ ఆదేశించారు. మంగళవారం అన్ని నియోజక వర్గాల్లో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి సంబంధిత జిల్లాల ఇంచార్జి మంత్రులు, జిల్లా నుండి ప్రాతినిధ్య వహించే మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులందరినీ ఆహ్వానించాలని స్పష్టంచేశారు. రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ప్రీ-మెట్రిక్ స్కాలర్షిప్స్ నిధులు విడుదల చేయడం జరిగిందని, ఈ స్కాలర్షిప్స్ లను సమర్థవంతంగా పంపిణీ చేయడాని మీ జిల్లాల్లో వెల్ఫేర్ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య తదితరులు పాల్గొన్నారు.



ఆలయాల అభివృద్ధే లక్ష్యంగా

# అడుగులు..!

- ఒక్కోదగ్గర ఒక్కో విధంగా ఆలయాలను అభివృద్ధి
- బాసర నుంచి కీసర దాకా అన్ని డెవలప్ చేస్తున్నం: దేవాదాయ శాఖ
- ప్రజా ప్రభుత్వంలో దేవాలయాల ఆదాయం ఘనంగా పెరిగింది
- భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేయడమే మా బాధ్యత : రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్, హైదరాబాద్ :**

ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల ఆదాయం గతం కంటే ఘననీయంగా పెరిగింది. గత ప్రభుత్వంలో పదేండ్లు ముఖ్యమంత్రి చేసిన ఒక నాయకుడు కేవలం ఒక దేవాలయం మినహా మిగతావి అన్నీ నిర్లక్ష్యానికి గురి చేయగా..ప్రజా ప్రభుత్వంలో మాత్రం అన్ని దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు సర్కారు కృషి చేస్తున్నది. అందుకే, ఆదాయం పెద్ద ఎత్తున పెరిగింది. 2023 సంవత్సరం చివరి అంకంలో రాష్ట్రంలోని ఉన్న 699 దేవాలయ సంస్థలను నుంచి రూ. 373.55 కోట్లు ఆదాయం వస్తే

మిగతా 3వ పేజీలో..



సూర్య ఎంగేజ్‌మెంట్‌కు

# సీఎంకు ఆహ్వానం

- సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తనయుడు సూర్య ఎంగేజ్‌మెంట్ కార్యక్రమం ఈ నెల 26న జరగనున్న సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. కార్యక్రమానికి హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డిని భట్టి విక్రమార్క- నీలిమ దంపతులు కోరారు. ఈ సందర్భంగా సమావేశం పూర్తిగా ఆత్మీయ వాతావరణంలో సాగింది. కుటుంబ కార్యక్రమం నేపథ్యంలో జరిగిన ఈ ముఖాముఖీ భేటీ రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశమవుతోంది. భట్టి విక్రమార్క దంపతులు సీఎంతో పాటు పలువురు కీలక మంత్రులను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు కూడా వ్యక్తిగతంగా ఆహ్వాన పత్రాలు అందజేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# 13 నెలలుగా కార్మికుల జీతాలేవ్..!

- ప్రభుత్వం వెంటనే చెల్లించాలంటూ హరీశ్ రావు డిమాండ్
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం అన్న వాగ్దానం ఎక్కడ?

**వేద న్యూస్, హైదరాబాద్ :**

మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు 13 నెలలుగా జీతాలు, బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

మిగతా 3వ పేజీలో..




# సర్కారీ దవఖానలో కరెంటు తిప్పలు

- అత్యవసర పరిస్థితుల్లో పవర్ కట్‌తో వైద్యంలో పొంచిన ముప్పు - అధికారులు దృష్టి సారించాలని పేషెంట్స్ రిక్వెస్ట్

**వేద న్యూస్, ఆసిఫాబాద్:**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కరెంటు తిప్పలు తప్పడం లేదు. సోమవారం అత్యవసర పరిస్థితిలో పవర్ కట్ కావడంతో రోగుల అటెండెంట్స్ ఆందోళన చెందారు. సోమవారం 6:30 గంటల ప్రాంతంలో ఇద్దరు అత్యవసరంగా క్రిటికల్ కేసుల కు సంబంధించి ఒకరు పాయిజన్ కేసు, మరొకరు నవజాత శిశువుకు సంబంధించిన వైద్యాన్ని డాక్టర్లు అందిస్తున్నారు. ఆ సమయంలో అనుకోకుండా కరెంటు పోయింది. దాంతో చీకట్లో ఫోన్ లైట్ల వెలుతురులోనే కొంత సమయం వైద్యులు పేషెంట్స్‌ను చూడాల్సి వచ్చింది. అయితే, కొద్దిసేపటికి కరెంటు వచ్చింది. దాంతో పేషెంట్ల సంబంధీకులు ఊపిరిపీల్చుకున్నారు. అనంతరం వైద్యులు సదరు పేషెంట్లకు ట్రీట్‌మెంట్ కొనసాగించారు. కానీ, మరీ అత్యవసర సమయంలో, పేషెంట్ అపరేషన్ థియేటర్‌లో ఉన్న టైంలో కరెంటు పోతే పరిస్థితి ఎలా? అని పేషెంట్లు అడుగుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించాలని, ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంబంధించి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతున్నారు. అత్యవసర సమయంలో కరెంటు పోతే దేవుడిలాంటి వైద్యులు కూడా రోగుల ప్రాణాలు కాపాడలేకపోతారని, ఆఫీసర్లు స్పందించి తగు




# అంగన్‌వాడీ రికార్డుల పరిశీలన

-'వేద న్యూస్' ఎఫెక్ట్.. - పూర్తి నివేదిక కలెక్టర్‌కు సమర్పిస్తాం: ఆఫీసర్లు

**వేద న్యూస్, టేక్మాల్:**

'వేద న్యూస్' తెలుగు దినపత్రిక ప్రచురించిన కథనానికి స్పందన వచ్చింది. ఈ నెల 23న 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక ప్రధాన సంచికలో 'అంగన్ వాడీ సరుకులు అంగడి పాలు!' శీర్షికన కథనం ప్రచురితమయి ంది. మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని కాద్లూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం టీచర్ సరుకులను మార్కెట్‌కు ఆటోలో సొమ్ము చేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారని కథనంలో వెల్లడించారు. చిన్నారులు, గర్భిణులకు అందాల్సిన నిత్యావసర సరుకులు పక్కదారి పడుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సంగతిని వార్తాకథనంలో విశదీకరించారు. ఈ


వేద న్యూస్
2025-11-23
https://epaper.vedhanews.in/

అంగన్‌వాడీ
సరుకులు అంగడిపాలు!

వేద న్యూస్, టేక్మాల్:

మెదక్ జిల్లా ఆందోల్ నియో జకవర్గం టేక్మాల్ మండల పరిధి లోని కాద్లూర్ గ్రామంలోని అం గన్ వాడీ కేంద్రం టీచర్.. సరు కులను మార్కెట్‌కు ఆటోలో తరలిస్తూ.. సొమ్ము చేసు కుంటు న్నారని స్థానికులు ఆరోపిస్తున్నా రు. పిల్లలు, గర్భిణులకు ఇచ్చే గుడ్లు ఇతర నిత్యావసరాలను ఇతరులకు అమ్ముకుంటు న్నారని పేర్కొన్నారు. అధికారులు పర్యవేక్షణ లోపం వల్లే టీచర్ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని, దీనిపై విచారణ జరిపి చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ హెమ భార్గ విని ఈ విషయమై వివరణ కోరగా, సమగ్ర విచారణ జరిపి రుజువైతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని తెలి పారు.




వార్తకు గ్రేడ్ వన్ సూపర్‌వైజర్ నాగమణి, పిడి పద్మావతి స్పందించి విచారణ చేపట్టారు. పిల్లలు, గర్భిణులకు ఇచ్చే గుడ్లు ఇతర నిత్యావసరాలను ఇతరులకు సంబంధించిన రికార్డులను సోమవారం పరిశీలించారు. రికార్డులు పరిశీలించిన అధికారులు సరుకులకు సంబంధించిన వివరాలను, టీచర్, ఆయా ల వచ్చిన ఆరోపణలు పరిశీలించి పూర్తి నివేదికను కలెక్టర్‌కు సమర్పిస్తామని వారు తెలిపారు.

# సమాజ వికృత పోకడకు రూపు!

## - లయబద్ధమైన సంగీతానికి తోడు అర్థవంతమైన లిరిక్స్
## - ఆలోచన రేకెత్తించేలా 'నమ్మాలో..నమ్మొద్దో తెలుస్తలేదురో' పాట

**వేద న్యూస్, జమ్మికుంట:**

కళ.. కళ కోసం కాదు.. సమాజం కోసం.. నిద్రాణమైన సమాజాన్ని తట్టి లేపి అభ్యుదయం దిశగా పయనించేలా చేయడం కోసం.. కాగా, అలా కళాకారుడిగా కవి స్పృశించని చోటు ఉండబోదని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. 'రవిగాంచని చోట కవిగాంచును'అనే నానుడిని అక్షరాలా నిజం చేస్తూ ముందుకు సాగుతున్నాడు ఈ యువకవి. నేటి సమాజంలో జరుగుతున్న వివాహేతర హత్య ఉదంతాలపై సదరు యువకవి..పుల్లూరి సమ్మయ్య కలం నుంచి వచ్చిన 'నమ్మాలో..నమ్మొద్దో తెలుస్తలేదురో' పాట యూట్యూబ్ వేదికగా తాజా విడుదలయింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వేల్లంపల్లి గ్రామవాసి పుల్లూరి సమ్మయ్య.. పాటల గనిగా ముందుకు సాగుతున్నారు.




**చక్కటి ముగింపు!**

'భర్త భార్యను హత్య చేయడం', 'భార్య భర్తను హత్య చేయడం', 'ప్రియుడి కోసం భర్తను ప్లాన్ చేసి మర్డర్ చేయించిన వైఫ్' వంటి ఘటనలు ఇటీవల కాలంలో వరుసగా జరిగాయి. అలాంటి ఘటనల నేపథ్యాన్ని పాటలో ఆవిష్కరించారు. 'నమ్మాలో..నమ్మొద్దో తెలుస్తలేదురో', 'నమ్మినోడు భూమ్మీద లేదురో' అంటూ తెలంగాణ యాసలో సత్యాన్ని చెబుతూ పాటను కొనసాగించారు. ఏ రకంగా కొందరు హత్యలకు పూనుకుంటూ కట్టుకున్న భర్తను కాటికి పంపుతున్నారు? ఎవరి మోజులో పడి ఏడు అడుగులు నడిచి ఎలా మోసం చేస్తున్నారు? ఇదంతా వరుసగా చోటు చేటుకున్న నేటి సమాజ వికృత పోకడను కండ్లకు కట్టినట్టుగా పాటలో తెలిపే ప్రయత్నం చేశారు. కొందరి వికృత తీరు వల్ల నమ్మకం కోల్పోతున్న సందర్భాన్ని ఉదహరిస్తూనే..'ఆమె'నే నమ్మకం అయి నేలన నిలవాలని ఆకాంక్షిస్తూ.. మగువను మొక్కేటి రోజులు రావాలి అంటూ.. పాటను ముగించారు. ఈ 'నమ్మాలో.. నమ్మొద్దో తెలుస్తలేదురో' పాటను సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ ప్రొడ్యూస్ చేశారు. పుల్లూరి సమ్మయ్య లిరిక్స్ అందించారు. ప్రశాంత్ ఓరుగంటి సంగీతం అందించగా, 'రంగస్థలం' సింగర్ రేల కుమార్ ఆలపించారు. రిథమిస్ట్‌గా షేక్ వాజిద్ హుస్సేన్ వ్యవహరించగా, రాజేశ్ పటేల్ ఎడిటింగ్ చేశారు. ఈ పాట 'పుల్లూరి పాట' చానల్‌లో విడుదల అయింది. పాట విడుదల సందర్భంగా దాసారపు నరేశ్, కేథపాక రత్నాకర్, బానోతు దేవేందర్, దాసారపు సదానందంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ

**వేద న్యూస్, రుద్రూర్ :**



రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్, సుల ే మాన్ నగర్, రుద్రూర్ గ్రామాలల్లో ఐకేపి మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేశా రు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు మాట్లాడుతూ.. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఈ చీరలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఈ చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నారోజి గంగారం, ఓబీసీ జనరల్ సెక్రెటరీ పట్ల సురేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దత్తాత్రి, కుర్మాజీ సాయిలు కృష్ణ, సులేమాన్ నగర్ మాజీ ఎంపిటిసి షేక్ గౌస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎస్ కే. అహమద్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎస్ కే ఖాజా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐకేపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ లో డిగ్రీ విద్యార్థుల సత్తా

**వేద న్యూస్, ఆసిఫాబాద్:**



ఈ నెల 23 వ తేదీన వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ నిర్వహించిన బాక్సింగ్ పోటీలలో జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో బికాం రెండవ సంవత్సరం చదువుతున్న ఎం ఉషా అరణ్య, బిఏ మొదటి సంవత్సరం విద్యార్థిని ఎస్ పుష్పలత లు సత్తా చాటి డిసెంబర్ 17 న పంజాబ్ లోని ఎల్పీయూ యూనివర్సిటీ లో జరిగే ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డి. శారద, ఏ. ఓ సుజాత, వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి విద్యార్థులు, పీడీ హారికను అభినందించారు. ఆల్ ఇండియా స్థాయిలో సైతం రాణించాలని ఆకాంక్షించారు.

# మహిళలకు చీరల పంపిణీ



**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలం వీరనారయణపూర్ గ్రామం లో గ్రామపంచాయతీ ఆవరణలో మహిళ స్వయం సహాయక సంఘం ఆడ బిడ్డల కు ఇందిరా మహిళా శక్తి చీరలను గ్రామ కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిధులుగా పాల్గొని సోమవారం పంపిణీ చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రతి పథకంలో రేవంత్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని , మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు . కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని పేర్కొన్నారు . కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మంద సుమన్ గౌడ్, సీనియర్ నాయకులు, దగ్గు రామారావు, మండ వెంకటేశ్వర్ గౌడ్, దగ్గు శ్రీనివాసరావు, నార్లగిరి నర్సింగం, భాస్కర్, గ్రామ కార్యదర్శి శ్రీనాథ్. వివో అధ్యక్షులు గడ్డం రమ, కోశాధికారి చదిరం జ్యోతి, సీఏ శశిత, ఫీల్డ్ అసి స్టెంట్ సంపత్, కారోబార్ మండ సునీల్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి




**వేద న్యూస్,కరీంనగర్:**

కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లర్లు కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బంది పెడుతున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ కి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిపంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులు పండించిన వరి పంట దిగుబడి రాక అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని చేతికి వచ్చిన పంటను విక్రయిస్తారని రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైస్ మిల్లర్లు వరి కొనమంటే ప్రభుత్వం కేటాయించిన కోటా అయిపోయిందని సాకులు చెబుతున్నారని జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులుగా మిల్లర్లు అనేక చోట్ల కొనుగోలు నిలిపివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూక,నల్ల గింజలు ఉన్నాయని పేరుతో బస్తాకు కిలో కటింగ్ పోను లోడ్ బస్తాలకు 4 నుండి 5 బస్తాలు కటింగ్ చేస్తున్నారని దీనివల్ల రైతన్న తీవ్రంగా నష్టపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు వెంటనే కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని వారు జాయింట్ కలెక్టర్ ను కోరారు. స్పందించిన జాయింట్ కలెక్టర్ వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ వినతి పత్రం సమర్పణలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే స్వామి, కే.సురేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు,ఉమ్మె%శీ%త్తల రవీందర్ రెడ్డి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘోర ప్రమాదం..!

## - కారులోనే దుర్గప్రసాద్ సజీవదహనం
## - హన్మకొండ భీమారంలో విషాదఛాయలు
## - కన్నీరుమున్నీరవుతున్న కుటుంబీకులు





**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

హైదరాబాద్ శివారు షామీర్‌పేట సమీపంలో ని బాహ్య వలయ రహదారిపై సోమవారం వేకువజామున జరిగిన ఘోర ప్రమాదంలో యువ జర్నలిస్ట్, వ్యాపారవేత్త తాళ్లపల్లి దుర్గప్రసాద్(31) కారులోనే సజీవదహన మయ్యాడు. హన్మకొండ జిల్లా భీమారం వినాయకుడి గుడి సమీపంలో నివాస ముంటున్న దుర్గప్రసాద్ జర్న లిస్టుగా పనిచేస్తూనే చేపల చెరువులు, ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పని నిమిత్తం హైదరాబాద్ వెళ్ళిన దుర్గప్రసాద్, అక్కడ తన అల్లుడి ఇంటి వద్ద కారు ఉంచి రైలులో విజయ వాడ వెళ్లాడు. తిరిగి వచ్చి రాత్రి అక్కడే బస చేసి, ఉదయం స్వగ్రామానికి బయలుదేరాడు. ఉదయం 5:25 నుంచి 5:30 గంటల మధ్యలో షామీర్‌పేట వద్దకు రాగానే నడుపు తున్న ఎకో స్పోర్ట్ వాహనంలో ఒక్కసారిగా మంటలు చెలరే గాయి. మంటల తీవ్రతకు వాహనం లాక్ కావడంతో బయటకు రాలేక లోపలే చిక్కుకు పోయి అక్కడ ి కక్కడే ప్రాణాలు వదిలాడు. మృతుడి స్వగ్రామం హాసనపర్తి మండలం జగిరి కాగా, తండ్రి ప్రభాకర్ ఆర్టీసీలో తనిఖీ వాహన చోదకుడిగా పనిచేసి విరమణ పొందా రు. సోదరుడు సురేష్ వివాహం అనంతరం ఉద్యోగ రీత్యా యూకేలో స్థిరపడ్డాడు. చేతికి అందివచ్చిన కొడుకు అకాల మరణంతో తల్లి దండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రమాద సమా చారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల:**



ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని సూచించారు.రెవెన్యూ శాఖకు 42, హౌసింగ్ 22, సీపీఓ, ఉపాధి కల్పన శాఖ అధికారికి 8 చొప్పున, డీఆర్డీఓ, ఎస్డీసీకి 7 చొప్పున, ఆర్డీఓ వేములవాడ, డీపీఓ, డీఈఓకు ఐదు చొప్పున, డీఏఓకు నాలుగు, నీటి పారుదల శాఖ, ఎక్సైజ్ శాఖ, సెస్ కు మూడు చొప్పున, ఏవో కలెక్టరేట్, బీసీ సంక్షేమ అధికారి, ఈఈ పీఆర్, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల కు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, మత్స్య శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, ఈడీఎం, ఈఈ ఆర్ అండ్ బీ, ఎంపీడీఓ వేములవాడ, ఎల్లారెడ్డిపేట, మున్సిపల్ కమిషనర్ వేములవాడ కు ఒకటి చొప్పున వచ్చాయి.భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు భీమా పెంపు పోస్టర్ ఆవిష్కరణభవన, ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ప్రభుత్వం ప్రమాద, సహజ బీమాను పెంచగా, దానికి సంబంధించిన పోస్టర్లను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్ తో కలిసి ఆవిష్కరించారు. కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ పిలుపు ఇచ్చారు.కార్యక్రమంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించాలి

**వేద న్యూస్, శాయంపేట:**



వార్షిక తనిఖీలో భాగంగా స్థానిక పోలీసు స్టేషన్ ను సోమవారం పరిసరాలను ఈస్ట్ జోన్ డీసిపీ అంకిత్ కుమార్, పరకాల ఏసీపి సి సతీష్ బాబు క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసులతో పరేడ్ నిర్వహించి వారి విధులు, తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు. విధులను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై నేరాల నివారణకు కృషి చేయాలన్నారు. గ్రామీణ పోలీస్ వ్యవస్థను పటిష్టం చేస్తూ గ్రామీణ ప్రజలకు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించాలని వారు సూచించారు.పోలీస్ స్టేషన్ లో రికార్డ్స్ చెక్ చేసిన అనంతరం తగిన సూచనలు అధికారులకు ఇచ్చారు. తరువాత పోలీసు స్టేషన్ ఆవరణం మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సిఐ పి. రంజిత్ రావ్ , ఎస్సై జక్కుల. పరమేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు..!

ప్రభుత్వం వచ్చిన తర్వాత చేపట్టిన కార్యక్రమాల ద్వారా 2024లో రూ.544.61 కోట్లు వచ్చినట్టు దేవాదాయ శాఖ గణాంకాలే చెబుతున్నాయి. కార్తీక మాసంలో.. యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయానికి ప్రజా ప్రభుత్వంలో భారీ ఆదాయం వచ్చింది. ఈ సమయంలోనే స్వామివారిని దర్శించుకున్న మొత్తంగా 20 లక్షల 52 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రజా ప్రభుత్వం భక్తులకు వసతులు కల్పించడం పెరగడంతో... భక్తుల సంఖ్య పెరిగిందని ఎండోమెంటు ఉన్నతాధికారులు అభిప్రాయపడుతున్నారు. టెంపుల్ కు ఆదాయం రూ.17 కోట్ల 62 లక్షల 33 వేల 331వచ్చాయి. అయితే, గతేడాది ఆదాయ రూ.14 కోట్ల 30 లక్షల 69 వేల 481వచ్చిన పరిస్థితి ఉంది. మొత్తంగా పరిశీలిస్తే... గతేడాది కంటే రూ.3 కోట్ల 31 లక్షల 63 వేల 850 ఆదాయం స్వామివారి దేవాలయానికి అధికంగా వచ్చింది. అయితే, ఈ ఆదాయం కూడా టెంపుల్ అభివృద్ధికే ఉపయోగించనున్నామని దేవాదాయ శాఖ స్పష్టం చేస్తున్నది.

**– ప్రధాన దేవాలయాల అభివృద్ధిలో పరుగులు**

వీటితో పాటు రాష్ట్రంలోని దేవాలయాల అభివృద్ధిపై ఎండోమెంటు శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలోని దేవాదాయ శాఖ పెట్టింది. అందుకు సంబంధించిన మాస్టర్ ప్లాన్ రూపొందించి వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా..రాష్ట్రవ్యాప్తంగా పలు ఆలయాల్లో సుమారు రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు రెడీఅయింది. ముఖ్యంగా చెరువుగట్టు, కొండగట్టు, భద్రాచలం, వేములవాడ ఆలయాలకు భారీగా నిధులు కేటాయించింది. యాదగిరి గుట్టలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ విమాన గోపురానికి 60 కిలోల బంగారు తాపడం పనులు జరుగుతున్నాయి. ఇందులో దేవస్థానం వద్ద నిల్వ ఉన్న 25 కిలోల బంగారంతోపాటు విరాళంగా వచ్చిన 35 కిలోల బంగారాన్ని వినియోగిస్తున్నారు. గోల్డ్ ప్లేటింగ్ తయారీ, ఫిక్సింగ్ చార్జీలకు కలిపి మొత్తం రూ. 8 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది. రానున్న బ్రహ్మోత్సవాల నాటికి ఈ పనులు పూర్తికానున్నాయి. ఇంకా 17 ఎకరాల్లో రూ.43.79 కోట్లతో వేదపాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశారు. దీంతోపాటు వసతి గృహాన్ని ఏర్పాటు చేయడానికి 101 ఎకరాల భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భక్తుల వసతి కోసం కొండపై డార్మెటరీ హాల్ ఏర్పాటు చేశారు. వైటీడీఏకు ప్రత్యేక చట్టాన్ని రూపొందించడంతోపాటు పరిపాలనలో పారదర్శకతకు పట్టం కట్టారు. వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.76 కోట్లు మంజూరు చేసింది. దీనిలో అన్నదానం సెంటర్ నిర్మాణానికి రూ.35.25 కోట్లు కేటాయించింది. శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి దేవాలయ అభివృద్ధి, గుడి చెరువు సుందరీకరణకు మరో రూ.20 కోట్లు మంజూరు చేసింది.

**– శరవేగంగా అన్ని ఆలయాల అభివృద్ధి**

భద్రాచలంలోని సీతారామచంద్ర స్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా భూ సేకరణకు ప్రభుత్వం రూ.60.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. వరంగల్ లోని శ్రీ భద్రకాళి అమ్మవారి దేవాలయ మాడవీధుల ఏర్పాటు, నిర్మాణానికి రూ.30 కోట్లు ప్రత్యేక అభివృద్ధి నిధులు, కాకతీయ అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (కుడా) నిధుల నుండి కేటాయించింది. మాడవీధుల పనులు పురోగతిలో ఉన్నాయి. దీంతోపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కొడవటంచశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం, దేవాలయ అభివృద్ధికి రూ.12.15 కోట్లు మంజూరు చేశారు. మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రముఖ కురుమూరి జాతరకు సంబంధించిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. అందులో భాగంగానే రూ.110 కోట్లతో కొండపైకి రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఖమ్మం జిల్లాలోని వైరా స్థానాల లక్ష్మీపురంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం కల్యాణ వేదిక, అభిషేక మండపం, వసతి గృహాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.3.20 కోట్లు మంజూరు చేసింది. కామారెడ్డి జిల్లాలోని సలాబత్‌పూర్ శ్రీ మారుతీ మందిర్‌కు సంబంధించి రూ.6.70 కోట్లతో కల్యాణమండపం, ప్రకారమండపం, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని నిర్ణయించారు.

**– భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేయడమే మా బాధ్యత : కొండా సురేఖ, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి**

గత ప్రభుత్వం కేవలం ఒక టెంపుల్ మాత్రమే డెవలప్ చేసిన పరిస్థితి ఉన్నది. అయితే, మా ప్రభుత్వం మాత్రం వేములవాడ, భద్రాద్రి, కొండగట్టు, ధర్మపురి మాత్రమే కాకుండా, రాష్ట్రంలోని చాలా దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నం. బాసర, కీసర భద్రాద్రి, భద్రకాళి ఐనవోలు, కొమురవెల్లి ఇలా ఎన్నో టెంపుల్ లను డెవలప్ చేస్తున్నం. వాటి విస్తరణ పనులు నడుస్తున్నాయి. వీలైనంత వేగంగా పనులు చేపడుతున్నం. టెంపుల్ పనులు పూర్తి చేసేదాకా మేం నిద్రపోం. అయితే, భక్తులకు ఇబ్బందుల్లేకుండా చేసేందుకే తాము ఈ చర్యలు చేపడుతున్నామన్నారు.

# 13 నెలలుగా కార్మికుల జీతాలేవ్..!

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం "కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం" అంటూ ఇచ్చిన హామీ ఇప్పటికీ మాటలకే పరిమితమైందని ఆయన విమర్శించారు. మొత్తానికి జీవనోపాధి కోసం పనిచేస్తున్న మహిళా కార్మికులు ఇప్పుడు "అప్పుల పాలయ్యాం%ొ% మొర్రో" అంటూ బాధలు వెల్లగక్కుతున్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. పేద కుటుంబాలకు చెందిన ఈ కార్మికుల జీతాలు నెలల తరబడి నిలిపివేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పాఠశాల విద్యార్థుల కోసం అత్యంత కీలకమైనదని, ఈ పథకాన్ని ముందుకు నడిపే మహిళలకు కనీస గౌరవం, ఆర్థిక భరోసా కూడా ఇవ్వని ప్రభుత్వం విఫలమైందని హరీశ్ రావు మండిపడ్డారు. బకాయిలను వెంటనే చెల్లించాలని, ఇకపై ఇలాంటి పరిస్థితులు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ముందు డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మంత్రి

**వేద న్యూస్, ఆదిలాబాద్ :**



ఆదిలాబాద్ జిల్లా అనుకుంట కాలనీ బంగారి గూడలో బాస గంగమ్మ-రమేష్ దంపతులు నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని మంత్రి అన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఇళ్లు పూర్తి చేసుకోలేని లబ్ధిదారులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో రుణ సాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.22,500 కోట్ల వ్యయంతో మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జూపల్లి పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబం సురక్షితమైన గృహాన్ని పొందాలి అన్నదే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులపై ఆయన తీవ్రమైన విమర్శలు గుప్పించారు. తులం బంగారం, రూ.4 వేల పెన్షన్ అంటూ మాటల దండలు వేసే బీఆర్ఎస్ నాయకులు, తమ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల భారం కిందకి నెట్టేశారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి వంటి అంశాల్లో ప్రజలను మోసపెట్టిందీ గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి మండిపడ్డారు. "ప్రజలకు బాకీ పడ్డది ఎవరో చెప్పాలంటే అదే బీఆర్ఎస్ ప్రభుత్వం" అని జూపల్లి వ్యాఖ్యానించారు. జిల్లాలోని బీజేపీ ప్రజాప్రతినిధులను ఉద్దేశించి కూడా జూపల్లి స్పందించారు. వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం తీసుకురావడంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. బిహార్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లే తెలంగాణకు కూడా కేంద్రం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పేదల గృహ కలలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**వేద న్యూస్, శాయంపేట:**



రైతులు పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకోవద్దని ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధర పొందాలని పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ అన్నారు . శాయంపేట మండలంలోని కాట్రపల్లి ,సూర్య నాయక్ తండా ,గోవిందపూర్ గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు .ఈ సందర్భంగా మారపెల్లి రవీందర్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం కేటాయించిన మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి క్వింటాకు ఐదు వందల రూపాయల బోనస్ పొందాలన్నారు. ఈ దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులను తాలూ తేమ పేరుతో ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వేణుగోపాలరావు, శాయంపేట పిఎసిఎస్ సీఈవో రాజమోహన్ , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ,నాయకులు పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి ,వైనాల కుమారస్వామి ,చిందం రవి ,దుబాస్ కృష్ణమూర్తి ,మారపెల్లి కట్టయ్య, జగన్ ,రఘు సింగ్ ,లక్ష్మణరావు ,మొగిలి ,మంజుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించాలి

## – బీఆర్ఎస్ నాయకుల డిమాండ్



**వేద న్యూస్, శంకరపట్నం:**

మండలంలోని వివిధ గ్రామాలలో గల ప్రజా సమస్యల పరిష్కారం కోసం సోమవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిందని,ప్రజా పాలన పేరుతో ప్రజలను ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపిస్తూ, మండలంలోని తెగిపోయిన కల్వల చెరువుకు మరమ్మతు చేయాలని, అదేవిధంగా అర్కండ్ల వాగు,కేశవపట్నం వాగులపై బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టాలని, మరియు మండల కేంద్రంలోని అరుంధతి కళ్యాణ మండపం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే మొదలుపెట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు పొద్దుటూరు సంజీవరెడ్డి, మాజీ సర్పంచులు మహేష్, కొండ్ర రాజయ్య, మండల నాయకులు మేకల కుమార్ తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవో 46ను రద్దు చేయాలి

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**



బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరేగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 42 శాతం నుంచి 22 శాతానికి తగ్గిస్తూ జారీ చేసిన జీవో నంబర్ 46ను వెంటనే రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేస్తూ జీవో ప్రతులను చించివేశారు. తదనంతరం ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామపంచాయతీలకు రావాల్సినటువంటి మూడు వేల కోట్ల నిధులు రావడానికి ఇంకా నాలుగు నెలల గడువు ఉన్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగా ఎన్నికల్లోకి పోవడానికి కారణమేందో చెప్పాల్సిన అవసరం ఉందని ఈ 46జీవో బీసీలను రాజకీయంగా సమాధి చేయడానికి కాంగ్రెస్ పార్టీ తీసుకు వచ్చిన జీవో అని మండిపడ్డారు. బీసీలు వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా ఎంపీటీసీలుగా ,జడ్పిటిసిలుగా కార్పొరేషన్ చైర్మన్ గా కావడం కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి అగ్రవర్ణ నాయకులు సహించలేక పోతున్నారని అందుకే వారి కుట్రలో భాగంగా ఈ 46 జీవోను తీసుకొచ్చి బీసీల వెన్ను విరుస్తా ఉన్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని బీసీలు నమ్మితే ఆ నమ్మకాన్ని వమ్ము చేసే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముందుకు పోతున్నారని అన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి వైఖరిని మార్చుకొని డిసెంబర్ ఫస్ట్ నుంచి జరుగుతున్నటువంటి శీతాకాల సమావే శంలో పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ జరిగే విధంగా తొమ్మిదో షెడ్యూల్లో 42శాతం రిజర్వేషన్ అమలుపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం పైన అఖిలపక్షంతో ముందుకెళ్లి పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుటాల్సింది పోయి బీసీలకు ధర్మబద్ధంగా రావలసినటువంటి 42శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుపడే ప్రయత్నం చేస్తే బీసీ సమాజం ఊరుకో బోధని జరగబోయేటటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం చెప్తారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు అన్వేష్, గణేష్, రాజశేఖర్, రాజేష్, అనిల్, సాయి వరుణ్, శ్రీకాంత్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

# ప్రభుత్వం బీసీలను మరిచిపోయింది..!




**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలములోని వెంకట్రావుపల్లి గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు బీసీ కులస్థులు కలసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అనగోని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ మాకు సర్పంచ్ కోసం రిజర్వేషన్ ఏ కులస్తులనైన పెట్టొచ్చు దాంట్లో మాకు ఎలాంటి ఇబ్బందులు లేదని కానీ గ్రామం లో 450 జనాభా కలిగిన మాకు ఒక్క వార్డు కూడా కేటాయించక పోవటం సరి కాదని ఇది మా ఆత్మగౌరవ సమస్య అని ఇంతకు ముందు సర్పంచ్ ఎన్నికలు అంటూ రెండు నెలల క్రితం మా గ్రామంలో 8వార్డ్ లు ఉండగా 4ఎస్సీ లు 4బీసీ లకు కేటాయించరూ అని కానీ ఇప్పుడు ఇలా ఏమి జరిగిందో తెలియదు కానీ 8వార్డు ల్లో ఒక్క బీసీ లకు కూడా కేటాయించ లేదని ఇప్పటికైనా అధికారులు రాజకీయ నాయకులు దీనిపై దృష్టి సారించి బీసీ లము గ్రామములో ఉన్నామని ఆలోచించి న్యాయం చేయాలని లేదంటే నిరసన కార్యక్రమం ఉధృతం చేస్తాం అని అన్నారు.సర్పంచ్ ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రిజర్వేషన్ల ను మండలాల గ్రామాల వారిగా సర్పంచ్ రిజర్వేషన్లు తెలుపడం జరిగింది.అందులో భాగంగా నే గ్రామంలో ఉన్న వార్డ్ రిజర్వేషన్లు కూడా కేటాయించడం తో కొన్ని గ్రామాల్లో గత వార్డ్ రిజర్వేషన్లు కు ఇప్పుడు పంపిన రిజిస్ట్రేషన్ లకు పొంతన లేకుండా అలాగే ఇట్టి విషయమై ఇల్లంతకుంట మండల ఎంపిడిఓ శశికళ ని వివరణ కోరగా వారు మాట్లాడుతూ దీంట్లో రాజకీయ నాయకులు కు సంబంధం లేదని ఇది పైన అధికారులు పంపిన దాన్ని మేము గ్రామాల్లో ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ముఖ్యంగా మండలంలో వెంకట్రావుపల్లి గ్రామము మరియు తిప్పాపూర్ గ్రామము కూడా ఇలాగే ఉంది అని ఎంపిడిఓ శశికళ తెలిపారు .ఈ కార్యక్రమంలో కూనబోయిన మల్లయ్య, బత్తిని వెంకటేష్, యాగర్ల మహేష్, లాస్య, జెట్టి రాయలింగం, పున్ని బాగవ్వ. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు యాంటీబయోటిక్స్ మందులపై అవగాహన

**వేద న్యూస్, రుద్రూర్ :**



ప్రపంచ యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ వారోత్సవాల్లో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలోని ఫుడ్ సైన్స్ టెక్నాలజీ కళాశాలలో వైద్యాధి కారిణి ఆయేషా సిద్ధిఖా ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ సూపర్ వైజర్ రవి కుమార్ విద్యార్థులకు యాంటీ బయోటిక్ మందులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యాంటీబయోటిక్స్ మందులను విచ్చలవిడిగా తీసుకోవడం వలన ఆ వ్యాధికారక సూక్ష్మజీవులకు, ఆ బయోటిక్స్ మందులకు వ్యతిరేకంగా నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వేంకట్ రెడ్డి, ఆరోగ్య విస్తీరణ అధికారి శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్తలు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం, నవంబర్ 25, 2025

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**- ఎస్పీ మహేష్ బి.గితే**

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 32 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమంర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# నేడు పండుగ వాతావరణంలో వడ్డీ లేని రుణాల పంపిణీ




**- కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**- విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**


**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**

జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలలో మంగళవారం స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని సెగ్మెంట్లలో ఏకకాలంలో పండుగ వాతావరణంలో జరిగేలా విస్తృత ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయం నుండి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సీ.ఈ.ఓ దివ్య దేవరాజన్ తదితరులతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఇందిరమ్మ చీరల పంపిణీ, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ నెల 25వ తేదీన (మంగళవారం) అన్ని సెగ్మెంట్లలో వడ్డీ లేని రుణాల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి చేపట్టాల్సిన ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా ఏర్పాట్లు చేయాలని, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, ఇతర ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని వారికి ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గాలలో గల 10 వేల 357 స్వయం సహాయక సంఘాలకు రూ.6 కోట్ల 52 లక్షల వడ్డీ లేని రుణాల కింద పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. నియోజకవర్గ స్థాయిలో చేపట్టే ఈ కార్యక్రమంలో మండల, గ్రామ మహిళా సమాఖ్యల ప్రతినిధులు అందరూ హాజరయ్యేలా చూడాలన్నారు. జెడ్పి సీఈఓ, ఇంచార్జి డీ.ఆర్.డీ.ఓ రామిరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు ఉమా, రాధిక ఐ.కె.పి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 5 నిమిషాల్లో లోన్ అనగానే ఆశపడొద్దు..!

**వేద న్యూస్, హైదరాబాద్ :**

"5 నిమిషాల్లో లోన్ అందిస్తాం" అంటూ ప్రజలను మోసం చేసే సైబర్ నేరాలు తెలంగాణలో వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర పోలీసు శాఖ కీలక హెచ్చరికను జారీ చేసింది. లోన్ యాప్‌ల పేరుతో అక్రమ లింకులు పంపుతూ ప్రజల వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ అకౌంట్ సమాచారాన్ని దోచుకునే సంఘటనలు పెరుగుతుండటంతో అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఇలాంటి యాప్‌లు ఇన్‌స్టాల్ చేయడం ద్వారా ఫోన్‌లోని వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, కాంటాక్టులు సైబర్ నేరగాళ్లకు వెళ్లి, తరువాత బెదిరింపుల ద్వారా డబ్బులు దోచే ఘటనలు వరుసగా జరుగు తున్నాయి. డబ్బు ఇస్తామని నమ్మించి తరువాత వడ్డీ పేరుతో వేధింపులకు గురి చేయడం, కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మనోభావాలను దెబ్బతీయడం వంటి దుర్మార్గాలు కూడా వెలుగులోకి రావడంతో పోలీ సులు కఠినమైన చర్యలు చేపట్టారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని ఏపీకే ఫైల్లను డౌన్‌లోడ్ చేయకూడదని, అనుమానాస్పద లింకులు, సందేశాలు వచ్చితే క్లిక్ చేయకుండా వెంటనే డిలీట్ చేయాల్సిందిగా సూచించారు. అవసరమైతే మాత్రమే అధికారిక బ్యాంక్ లేదా ధృవీకరణ ఉన్న ఎన్బీఎఫ్ సీల యాప్‌లను ఉపయోగించాలని, వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో




ఉన్నవారిని లక్ష్యంగా చేసుకుని ఈ మోసాలు జరుగుతున్నాయని, ఎవరైనా బారిన పడ్డట్లయితే వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్ లేదా స్థానిక పోలీసులకు సమాచార మివ్వాలని తెలంగాణ పోలీసులు సూచించారు.

# ఎంపీ,ఎమ్మెల్యేలను కలిసిన నూతన డీసీసీ అధ్యక్షులు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**





వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యని, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని నూతనంగా ఎన్నికైన హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నూతన డిసిసి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు. హన్మకొండ, వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పార్టీ పటిష్టానికి అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# సురేఖమ్మ నా కొడుకు నిశ్చితార్థంకు రావాలె..!

**- మంత్రి కొండా సురేఖను ప్రత్యేకంగా ఆహ్వానించిన డిప్యూటీ సీఎం భట్టి**

**వేద న్యూస్, హైదరాబాద్ :**



సురేఖమ్మ నా కొడుకు ఎంగేజ్‌మెంటుకు తప్పక రావాలంటూ తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి కొండా సురేఖను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ మేరకు సోమవారం మంత్రి కొండా సురేఖ జూబ్లీహిల్స్ నివాసానాకి తన సతీమణి మల్లు నందినితో వచ్చి ఆమెను సాదరంగా ఆహ్వానించారు. నవంబర్ 26వ తేదీన హైదరాబాద్ లో జరుగనున్న తమ కుమారుడు సూర్య విక్రమాదిత్య నిశ్చితార్థానికి మంత్రి సురేఖ ను వారి కుటుంబాన్ని స్వయంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికిన మంత్రి సురేఖ సాంప్రదాయబద్ధంగా ఆహ్వానాన్ని స్వీకరించారు. అనంతరం సురేఖ మనవడు మురళీకృష్ణ పటేల్ తో, భట్టి విక్రమార్క కొద్దిసేపు సరదాగా ముచ్చటించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం

**వేద న్యూస్, రుద్రూర్ :**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రుద్రూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గాండ్ల మధు ఆధ్వర్యంలో సోమవారం బాన్సువాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ను బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చించారు. మాజీ ఎమ్మెల్యే ను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

**వేద న్యూస్, హైదరాబాద్:**



నాగోల్ లోని సంస్కృతి వరల్డ్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జీఎస్ కే స్పోర్ట్స్ ఎరినా ను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కొత్తపేట కార్పొరేటర్ పవన్ కుమార్ తో కలిసి పలు క్రీడలను ఆడారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ.. విద్యార్థులను చిన్నప్పటి నుంచే క్రీడలు వైపు మళ్ళించాలని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ బారిన పడుతున్న నేటి కాలంలో వారు క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తుందని స్పోర్ట్స్ పాలసీని రూపొందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గారపు శరత్, స్పోర్ట్స్ ఏరీనా నిర్వాహకులు గిరిధర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# అతివేగం, నిర్లక్ష్యంతో ప్రమాదం




**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ?వెంకట్రావుపల్లి గ్రామ సమీపంలో అతివేగంతో, నిర్లక్ష్యంగా టిప్పర్‌ను నడిపి ద్విచక్ర వాహనదారుడిని ఢీకొట్టి తీవ్ర గాయాలకు గురిచేసిన ఘటనలో నిందితుడైన టిప్పర్ డ్రైవర్‌ను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు బోయినిపల్లి ఎస్ఐ రమాకాంత్, వివరాలు వెల్లడించారు.? ఈ నెల 22న ఉదయం 08:30 గంటల సమయంలో గంగాధర మండలం ఒద్యారం గ్రామానికి చెందిన గిరిధర్ తన ద్విచక్రవాహనం పై వెళ్తున్నప్పుడు. వెంకట్రావుపల్లి గ్రామ చౌరస్తా సమీపంలోని బ్రిడ్జ్ వద్దకు రాగానే, వెనుక వైపు నుండి వేగంగా వస్తున్న టిప్పర్, గిరిధర్‌ను బలంగా ఢీకొట్టింది. టిప్పర్ డ్రైవర్ మహారాష్ట్రకు చెందిన దిలీప్ తాతెరావు భగత్, తన వాహనాన్ని అధిక వేగంగా, నిర్లక్ష్యంగా నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగింది. టిప్పర్ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న గిరిధర్, కిందపడి తీవ్ర గాయాల పాలయ్యాడు.?ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసు దర్యాప్తులో భాగంగా టిప్పర్ డ్రైవర్ దిలీప్ తాతెరావు భగత్, ను సోమవారం అరెస్ట్ చేశారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానానికి రిమాండ్ కోసం పంపినట్లు ఎస్ఐ రమాకాంత్, తెలిపారు.

# వీధి కుక్కలలో చర్మ వ్యాధులు..!

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల గ్రామాలలో వీధి కుక్కలు చర్మ వ్యాధితో కనపడుతూ రోజు రోజుకు వికృత రూపంలో కనపడుతున్నవి. కుక్కల చర్మంపై వెంట్రుకలు, ఊడి, మచ్చలు పడి, పుండ్లు పడి, పురుగులతో కనిపిస్తున్నాయి. ఈ వ్యాధి ఒక కుక్క నుంచి మరొక కుక్కకు సోకడంతో వీధి కుక్కల, అన్నింటికి ప్రబలింది. కుక్కలకు సోకిన వ్యాధి నెలల తరబడి కావస్తున్న నివారణకు ప్రభుత్వ ఆరోగ్య శాఖ, చేసిన చర్యలు శూన్యంగా ఉంది. కుక్కలకు సోకిన వ్యాధి వలన ప్రజలు, ఎటువంటి అనారోగ్యానికి గురి కాకుండా చర్యలు చేపట్టాలి అని కోరుతున్నారు. వ్యాధి బారిన పడిన కుక్కలను జన సంచారం, లేని ప్రాంతాల్లో విడిచి పెట్టే ఆలోచన వెంటనే చేయాలని, ఇప్పటికే కుక్కలకు సోకిన చర్మ వ్యాధి, పై పలు కథనాలు వచ్చిన నివారణ చర్యలలో ఫలితం లేదు అని. వృద్ధులకు, పిల్లలకు సోకే ప్రమాదం ఉందని పిల్లల, తల్లి, తండ్రులకు, భయాందోళన కల్గిస్తుంది. కావున అధికారులు వెంటనే చర్యలు చేపట్టి, ప్రజలకు ఎలాంటి ఆనారోగ్య సమస్యలు రాకుండా అరికట్టాలి అని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# లోతుగా చెక్‌డ్యాం కేసు దర్యాప్తు

**- హుజూరాబాద్ ఏసీపీ మాధవి**

**వేద న్యూస్, జమ్మికుంట:**




ఏసీపీ మాధవి మాట్లాడుతూ... సుమారు రూ.3 కోట్లు విలువ చేసే తనుగుల చెక్ డ్యాం ధ్వంసం కావడంపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు హుజురాబాద్ ఏసీపీ మాధవి తెలిపారు. జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఆమె సోమవారం అత్యవసర మీడియా సమా వేశం నిర్వహించారు. ఇటీవల సంచలనం సృష్టించిన తనుగుల చెక్ డ్యాం ధ్వంసం ఘటనపై జరుగు తున్న విచారణ పురోగతిని వెల్లడించారు. చెక్ డ్యామ్... సాధారణంగానే కొట్టుకుపోయిందా? లేక ఎవరైనా కుట్రపూరితంగా ధ్వంసం చేశారా? అనే రెండు ప్రధాన కోణాలలో దర్యాప్తు జరుగుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి, పోలీసులు ఇప్పటికే పలువురు అనుమా నితులను అదుపు లోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిపారు. చెక్ డ్యాం ధ్వంసానికి కారకులైన వారిని గుర్తించి, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ఈ దర్యాప్తుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తా మన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073

# అంగరంగ వైభవంగా రథోత్సవం

**– భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు**

**వేద న్యూస్, తిరుపతి :**



తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన సోమవారం ఉదయం రథోత్సవం కన్నులపండుగగా జరిగింది. ఉదయం 09.15 గంటలకు ధనుర్ లగ్నంలో రథోత్సవం మొదలై ఆలయ నాలుగు మాడ వీధుల్లో సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో రథాన్ని లాగారు. సర్వాలంకార శోభితమైన రథంలో ప్రకాశించే అలమేలు మంగ సకలదేవతా పరివారంతో వైభవోపేతంగా తిరువీధులలో విహరించే వేళలో ఆ తల్లిని సేవించిన భక్తుల కోరికలు సిద్ధిస్తాయని విశ్వాసం. రథోత్సవం ఉత్సవం మాత్రమే కాదు. భక్తుల హృదయక్షేత్రాలలో తాత్త్వికబీజాలు విత్తే ఒక యజ్ఞం. సింగారించిన పాలకడలి గారాలపట్టిని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లబిస్తుంది. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారికి రథమండపంలో శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, పన్నీరు, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేస్తారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేస్తారు. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారు దర్శనం ఇచ్చారు. రథోత్సవంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయంస్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వి. వీర బ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసాచార్యులు, అర్చకులు, ఇతర అధికారులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# టీటీడీకీ రూ.20 లక్షలు విలువ చేసే వినికిడి యంత్రాలు విరాళం

**వేద న్యూస్, తిరుపతి :**



తిరుపతికి చెందిన నగరం విరాట్ రూ.20 లక్షలు విలువ చేసే 105 వినికిడి యంత్రాలను సోమవారం టిటిడికి బహుకరించారు.
ఈమేరకు వినికిడి యంత్రాలను టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ కు అందజేశారు. శ్రవణం ప్రాజెక్టులో శిక్షణ పూర్తి చేసుకుని బయటకు వెళ్లే పిల్లలకు ఈ వినికిడి యంత్రాలను అందజేస్తారు. శిక్షణ పూర్తి అయ్యాక ఈ యంత్రాల ద్వారా వినికిడి లోపం లేకుండా ఉండేందుకు ఉపయోగపడతాయి.

# వేగం పెంచుతున్న వాతావరణ మార్పులు

- భారత దేశానికి ముందున్న పర్యావరణ సవాళ్లు
- కాలావరణ అస్థిరత దేశానికి కొత్త హెచ్చరిక
- పర్యావరణ నష్టం – ఆర్థిక వ్యవస్థపై పెరుగుతున్న ప్రభావం
- భవిష్యత్ తరాల కోసం తక్షణ చర్యల అవసరం

**వేద న్యూస్ డెస్క్**

భారత దేశం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు రోజు రోజుకు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. అసాధారణ వర్షాలు, దీర్ఘకాలిక ఎండలు, హఠాత్తుగా ఉధృతమవుతున్న తుపానులు, తరచూ సంభవిస్తున్న వరదలు ఇవి దేశంలోని వాతావరణ వ్యవస్థలో తీవ్రమైన అస్థిరత ఏర్పడుతున్న సంకేతాలు. గత దశాబ్దంతో పోలిస్తే ఇప్పుడు వాతావరణ మార్పుల వేగం మూడింతలు పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో కరువు తీవ్రత పెరగడం, దక్షిణ ????ంలో భారీ వర్షాల దాడి అధికమవడం, తూర్పు ప్రాంతాల్లో తుపానుల ప్రభావం పెరగడం ఇవి దేశానికి భారీ హెచ్చరికలుగా మారాయి.

పర్యావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంపై చాలా స్పష్టంగా కనిపిస్తుంది. పంట చక్రాలు మారిపోవడం, వర్షపాతం అప్రతిభావంతంగా మారడం, నేలలో తేమ తగ్గిపోవడం ఇవి రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నాయి. వాతావరణ మార్పుల వల్ల ఆర్థిక వ్యవస్థపై వచ్చే ప్రభావం రోజురోజుకు పెరుగుతోంది. తుపానుల కారణంగా తీరప్రాంతాల్లో పరిశ్రమలకు, రవాణా వ్యవస్థలకు కలిగే నష్టాలు సంవత్సరానికో భారీ భారం అవుతున్నాయి. పర్యాటకం, మత్స్యకారాలు, గ్రామీణ ఉపాధి పై కూడా దీని తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన అవసరాలు పెరగడం ద్వారా కాలుష్యం మరింత పెరిగి, వాతావరణ మార్పులను మరింత వేగంగా ముందుకు నెడుతోంది.

భారత దేశం చరిత్రాత్మకంగా పర్యావరణస్నేహి సంస్కృతిని కలిగి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లు విస్తృతమైనవి. నగరీకరణ పరిశ్రమల కాలుష్యం ఇవి వాతావరణ మార్పులను వేగవంతం చేస్తున్నాయి. చిన్న నదులు ఎండిపోవడం, భూగర్భజలాల స్థాయి పడిపోవడం, గాలి నాణ్యత దిగజారడం ఇవి ప్రజల ఆరోగ్యాన్ని కూడా ప్రమాదంలోకి నెడుతున్నాయి. ముఖ్యంగా మెట్రో నగరాల్లో గాలి కాలుష్యం పిల్లలు, వృద్ధులు, మహిళలు ఎక్కువగా ప్రభావితమవుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

పర్యావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంపై చాలా స్పష్టంగా కనిపిస్తుంది. పంట చక్రాలు మారిపోవడం, వర్షపాతం అప్రతిభావంతంగా మారడం, ఇవి రైతుల ఆదాయాన్ని దెబ్బతీస్తున్నాయి. అవుతున్నాయి. పర్యాటకం, మత్స్యకారాలు, గ్రామీణ ఉపాధి పై కూడా దీని తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన అవసరాలు పెరగడం ద్వారా కాలుష్యం మరింత పెరిగి, వాతావరణ మార్పులను మరింత వేగంగా ముందుకు నెడుతోంది.

భవిష్యత్ తరాలకు సురక్షిత వాతావరణం అందించాలంటే దేశం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. పునరుత్పాదక విద్యుత్ వనరులపై దృష్టి పెంచడం, నగరాల్లో పచ్చదనం పెంచడం, నదీ పరిరక్షణపై కఠిన చర్యలు తీసుకోవడం, అడవులను విస్తరించడం ఇవి ఇక ఆలస్యం చేయలేని అవసరాలే. పర్యావరణ పరిరక్షణను ప్రజల దైనందిన జీవనంలో భాగం చేయడం అత్యంత ముఖ్యమైన బాధ్యత. ప్రభుత్వాలు, పరిశ్రమలు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు తన వంతుగా మార్పు తీసుకురావాలి. వాతావరణ మార్పులు దేశానికి మాత్రమే కాదు ప్రపంచానికి కూడా అపాయం. కానీ సమిష్టిగా, పట్టుదలతో, సక్రమ ప్రణాళికతో ముందడుగు వేస్తే భవిష్యత్ తరాలకు సురక్షిత భూమి అందించడం మన చేతిలోనే ఉంది.

# ఏసీబీ వలలో సహాయ కార్మిక అధికారి

**వేద న్యూస్, ఖమ్మం :**

ఖమ్మం జిల్లాలో లంచం తీసుకుంటూ సహాయ కార్మిక అధికారి కర్నె చందర్ అనిశా (అవినీతి నిరోధక శాఖ) అధికారులకు పట్టుబడ్డారు. తన తండ్రి మరణానికి సంబంధించిన లబ్ధిదారుడు దరఖాస్తును ఉన్నతాధికారులకు పంపించేందుకు, అంత్యక్రియల ఖర్చులుగా మంజూరు అయ్యే లక్షా ముప్పై వేల రూపాయలు పొందే ప్రక్రియను వేగవంతం చేయాలంటే లంచం ఇవ్వాలని ఫిర్యాదుదారుని బెదిరించినట్లు అనిశా వెల్లడించింది. దరఖాస్తు పంపే ప్రక్రియలో సహకరిస్తానని చెప్పి రూ.15 వేల లంచం స్వీకరించే సమయంలోనే చందర్‌ను అధికారులు రంగెహస్తం పట్టుకున్నారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు కింద ఈ ఆర్థిక సహాయం అందుతుండగా, అర్హత ఉన్నవారిని ప్రయోజనం చేసేందుకు ప్రభుత్వం కఠిన చర్యలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగినట్లయితే వెంటనే అనిశా టోల్ ఫ్రీ నంబర్ 1064 కి కాల్ చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా 94404 46106 కు, ఫేస్‌బుక్ మరియు ఎక్స్ వేదికల ద్వారా కూడా ఫిర్యాదులను నమోదు చేయవచ్చని శాఖ తెలిపింది. ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని కూడా హామీ ఇచ్చింది.



# ‘దుర్గ’ ఆస్పత్రిలో చక్కటి వైద్య సేవలు

**– ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పలు సేవల ధరల తగ్గింపు**
**– హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్ గౌడ్ వెల్లడి**

**వేద న్యూస్, జమ్మికుంట:**

జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్, దుర్గ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రి ప్రథమ వార్షికోత్సవం మంగళవారం జరుపుకోనున్న సందర్భంగా ప్రత్యేకంగా పలు సేవల ధరలు తగ్గిస్తున్నట్లు ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పి.కిరణ్ గౌడ్ తెలిపారు. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు ఆస్పత్రిలో వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం నుంచి వచ్చే నెల 5 వంకు వైద్యులు ఉచితంగానే ఓపీ చూస్తారని వెల్లడిచారు. వైద్యుల వద్దకు చూపించుకునేందుకుగాను పేషెంట్స్ ఎలాంటి కన్సల్టేషన్ ఫీజు ఉండబోదని చెప్పారు. ల్యాబ్ టెస్టులపై 20 శాతం, ఎక్స్ రేపై 10 శాతం, మెడిసిన్ పై 15 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నట్టు స్పష్టం చేశారు. ఆస్పత్రిలో నిపుణులైన వైద్యులు..ఎంబీబీఎస్ ఎంఎస్ ఆర్థో, ఎఫ్ఐజేఆర్, ఎఫ్ఐటి(కిమ్స్ ఆస్పత్రి), జాయింట్ రీప్లేస్‌మెంట్ స్పైన్, స్పోర్ట్స్ ఇంజూరీస్, పెయిన్ మేనేజ్‌మెంట్, రోబోటిక్ సర్జన్‌గా పేరు గాంచిన డాక్టర్ తరుణ్ సింగ్, ప్రముఖ చాతి వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.విజేత రెడ్డి ఎంబీబీఎస్ ఎండీ రెస్పిరేటరీ మెడిసిన్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు



# ఘనంగా పాయకరావుపేట టీడీపీ కమిటీల ప్రమాణస్వీకారం

**– “పదవులు అలంకారం కాదు ప్రజాసేవ బాధ్యత” అనిత వంగలపూడి**
**– జెండా ఆవిష్కరణతో ప్రారంభమైన కార్యక్రమం**

**అమరావతి, వేద న్యూస్:**



పాయకరావుపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణస్వీకార కార్యక్రమం నక్కపల్లి క్యాంప్ కార్యాలయంలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ప్రారంభ కార్యక్రమంగా మంత్రి అనిత వంగలపూడి, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బూత్ స్థాయి నుంచి మండల కమిటీల వరకు నియమితులైన ప్రతినిధులకు ప్రమాణస్వీకారం చేయించారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే కార్యకర్తలు ఎల్లప్పుడూ గుర్తింపు పొందుతారని, కమిటీల్లో లభించే పదవులు వారి సేవాభావానికి సాక్ష్యమని అనిత వంగలపూడి పేర్కొన్నారు. ఈ పదవులను అలంకారంగా కాదు, ప్రజలు ఎదురు చూసే బాధ్యతగా తీసుకోవాలని ఆమె సూచించారు. పార్టీకి మద్దతు ఇచ్చే ప్రతి ఇంటిలో తెలుగుదేశం సిద్ధాంతాలు మరింత బలపడేలా కృషి చేయాలంటే నాయకులు కార్యకర్తలు ఐకమత్యంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని ఆమె స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేందుకు కార్యకర్తల పాత్ర అత్యంత కీలకమని అనిత తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ పనితీరును, పార్టీ ధ్యేయాలను వివరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తల సంక్షేమం తమ మొదటి ప్రాధాన్యమని ఆమె అన్నారు. పాయకరావుపేట నియోజకవర్గంలో టీడీపీ పునఃబలీకరణ కోసం రూపొందించిన కమిటీలతో పార్టీ మరింత శక్తివంతం అవుతుందని సమావేశంలో నాయకులు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టం కావటం కోసం సమిష్టి కృషి అవసరమని, ప్రజలకు చేరే కార్యక్రమాల్లో ఎవరూ వెనుకాడకుండా ఉండాలని పిలుపునిచ్చారు.

# కుప్పంలో ‘1.5 మ్యాటర్స్’ క్లైమేట్ యాక్షన్ ఉద్యమానికి నాంది



**– యువత కోసం గ్రీన్ ఇంటర్న్‌షిప్ ప్రకటించిన భువనేశ్వరి**

**అమరావతి, వేద న్యూస్:**

ఐక్యరాజ్యసమితి గుర్తింపు పొందిన సంస్థ వన్ మిలియన్ వన్ బిలియన్ బృందంతో సంభాషించడం ఆనందమేసిందని నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పంలో ‘1.5 మ్యాటర్స్’ క్లైమేట్ యాక్షన్ ఉద్యమాన్ని ప్రారంభించడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఈ కార్యక్రమం కుప్పం నుంచి ఆరంభమవడం విశేషమన్నారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నివారణ పై యువతలో అవగాహన పెంచే లక్ష్యంతో ఈ ఉద్యమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల పాల్గొనడం, శిక్షణ కార్యక్రమాలు, స్థానిక స్థాయిలో పర్యావరణ చర్యలు ఈ ఉద్యమంలో భాగంగా ఉంటాయి. ఈ కార్యక్రమం సందర్భంగా కుప్పంలో వన్ మిలియన్ వన్ బిలియన్ గ్రీన్ ఇంటర్న్‌షిప్పు కూడా నారా భువనేశ్వరి ప్రకటించారు. ఏఐసీటీఈ, సేల్స్‌ఫోర్స్ సహకారంతో అందిస్తున్న ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా యువతకు స్థిరమైన అభివృద్ధి (సస్టైనబిలిటీ), హరిత సాంకేతికత, నూతన డిజిటల్ నైపుణ్యాలపై ప్రత్యక్ష అనుభవం లభించనుంది. “ఆంధ్రప్రదేశ్ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని సమాజానికి ఉపయోగపడే విజయవంతమైన కెరీర్‌లు నిర్మించాలి” అని భువనేశ్వరి ఆశాభావం వ్యక్తం చేశారు. వన్ మిలియన్ వన్ బిలియన్ బృందం చేస్తున్న సేవలు దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయని ఆమె అభినందించారు.

# అజిత్‌సింగ్‌నగర్‌లో ఈగిల్ సైకిల్ ర్యాలీ

**అమరావతి, వేద న్యూస్:**

మాదకద్రవ్యాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు “డ్రగ్స్‌కు నో బ్రో – సైకిల్ తొక్కు బ్రో” అనే నినాదంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈగిల్ విభాగం ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ ర్యాలీకి ఈగిల్ విభాగాధిపతి, ఐజీ ఎ.కె. రవికృష్ణ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమం ద్వారా యువతను మాదకద్రవ్యాల నుంచి దూరంగా ఉంచడమే లక్ష్యమని పోలీసులు తెలిపారు. ఆరోగ్యకర జీవనశైలి, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం కోసం సైక్లింగ్‌ను అలవాటు చేసుకోవాలని సందేశమిచ్చారు. డ్రగ్ వ్యసనంతో కుటుంబాలు, సమాజం ఎదుర్కొంటున్న నష్టాలను అరికట్టేందుకు ఈగిల్ విభాగం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతోంది. అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతం ప్రజలు, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొని ర్యాలీకి ఆత్మీయంగా స్పందించారు



వేద న్యూస్

మంగళవారం, నవంబర్ 25, 2025

# నవంబర్ 30న చరిత్ర రాసే రోహిత్ - కోహ్లీ జోడీ

**వేద న్యూస్ డెస్క్:**



భారత క్రికెట్ అభిమానులకు సంతోషకరం. దక్షిణాఫ్రికాతో జరగబోయే మూడు ఏకరోజు మ్యాచ్‌ల సిరీస్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ జోడీ అరుదైన చరిత్రకు సిద్ధమైంది. ఇప్పటివరకు ఈ ఇద్దరూ భారత జట్టు తరఫున కలసి 391 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడారు. ఇదే సంఖ్యను సచిన్ టెండూల్కర్ - రాహుల్ ద్రవిడ్ జోడీ గతంలో నమోదు చేసింది. ఇప్పుడు నవంబర్ 30న జరిగే తొలి మ్యాచ్‌లో వీరిద్దరూ మరోసారి మైదానంలోకి దిగితే, ఆ రికార్డును దాటించి భారత తరఫున అత్యధికంగా కలిసి ఆడిన జోడీగా నిలవనున్నారు. దేశీయంగా ఎంతో ప్రజాదరణ పొందిన ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్ల కలయిక మరోసారి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయబోతోంది. గత కొన్నేళ్లుగా విశ్రాంతులు, గాయాల కారణంగా స్వదేశంలో వీరిద్దరినీ ఒకేసారి ఆటలో చూడడం అరుదుగా మారింది. ఇప్పుడు మళ్లీ అదే జోడీని మైదానంలో చూసేందుకు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా దూరమవ్వడంతో, జట్టుకు తాత్కాలిక సారథ్యాన్ని కేఎల్ రాహుల్‌కు అప్పగించారు. ఆయన నేతృత్వంలో రోహిత్, కోహ్లీ జోడీ మళ్లీ మెరిసే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రపంచ క్రికెట్‌లో అత్యంత విజయవంతమైన ఆటగాళ్లుగా గుర్తింపు పొందిన ఈ ఇద్దరూ, ఇప్పుడు భారత క్రికెట్ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయాన్ని రాయబోతున్నారు. గతంలో భారత జట్టు తరఫున అత్యధిక అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ప్రముఖ జోడీలుగా సచిన్ - ద్రవిడ్, ద్రవిడ్ - గంగూలీ, సచిన్ - కుంబ్లే, సచిన్ - గంగూలీ పేర్లు వినిపించేవి. ఇప్పుడు ఆ జాబితాలో అత్యున్నత స్థానాన్ని రోహిత్ - కోహ్లీ జోడీ దక్కించుకోబోతుండటం విశేషం. భారత్ - దక్షిణాఫ్రికా మధ్య మూడు మ్యాచ్‌ల సిరీస్ నవంబర్ 30న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ రాంచీలో, రెండోది రాయ్‌పూర్‌లో, మూడోది విశాఖపట్నంలో జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లతో భారత క్రికెట్ చరిత్రలో మరో అరుదైన మైలురాయి నమోదవుతుందని అభిమానులు విశ్వసిస్తున్నారు.

# ఇండియా 201 ఆలౌట్..

## - జాన్సెన్ ధాటితో కుదేలైన బ్యాటింగ్

**వేద న్యూస్ డెస్క్:**



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో రెండు వందల ఒకటి పరుగులకే ఆలౌటైంది. దీంతో సఫారీలకు తొలి ఇన్నింగ్స్‌లో రెండు వందల ఎనభై ఎనిమిది పరుగుల భారీ ఆధిక్యం లభించింది. మూడో రోజు ఆటలో భారత బ్యాటర్లు వరుస విఫలాలతో తడబడడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. మొ త్తం 83 పాయింట్ ఐదు ఓవర్లలో భారత ఇన్నింగ్స్ ముగిసింది. బ్యాటింగ్‌లో యశస్వీ జైస్వాల్ ఒక్కడే అర్ధ శతకం సాధించాడు. వాషింగ్టన్ సుందర్ 92 బంతుల్లో నలభై ఎనిమిది పరుగులు చేయగా, కుల్దీప్ యాదవ్ 134 బంతుల్లో పంతొ మ్మిది పరుగు లు చేశాడు. ఈ ఇద్దరూ కలిసి ఎనిమిదవ వికెట్‌కు డెబ్బై రెండు పరుగుల కీలక భాగ స్వామ్యాన్ని అందించి ఇన్నింగ్స్‌ను కొంతవరకు నిలబెట్టేందుకు ప్రయత్నించారు. కానీ టేలెండర్లు త్వరగా వెనుదిరగడంతో భారత్ పెద్ద స్కోర్ చేయలేకపోయింది. దక్షిణాఫ్రికా బౌలింగ్‌లో మార్కో జాన్సెన్ చెలరేగి ఆరు వికెట్లు తీసుకుని భారత బ్యాటింగ్‌కు భారీ దెబ్బ తీశాడు. స్పిన్నర్ హార్మర్ మూడు వికె ట్లు తీసి కీలక పాత్ర పోషించాడు. ఇప్పటికే దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వందల ఎనభై తొ మ్మిది పరుగులు చేయగా, భారత్ భారీ వెనుకంజలో పడింది. మ్యాచ్‌పై సఫారీలు పూర్తిస్థాయి పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తుండగా, భారత జట్టుకు ఇది కఠినమైన పరీక్షగా మారింది.

# ఆ స్థానంలో తిలక్ వర్మే సరిపోతాడు - ఇర్ఫాన్ పఠాన్



**వేద న్యూస్ డెస్క్:**

దక్షిణాఫ్రికాతో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు భారత జట్టు ఇప్పటికే ఖరారైంది. ఈ నేపథ్యంలో నాలుగో స్థానం బ్యాటింగ్‌పై మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఆసియాకప్‌లో అద్భుతంగా రాణించిన తిలక్ వర్మను వన్డేల్లో కూడా నాలుగో స్థానంలో ఆడించాలి అని సూచించాడు. తిలక్ వర్మ వద్ద సహనం ఎక్కువగా ఉన్న బ్యాటింగ్ శైలి ఉందని, అతడు ముందుగా క్రీజులో స్థిరపడతాడని, ఆ తర్వాత పరిస్థితిని బట్టి పరుగులు వేగంగా సాధిస్తాడని పఠాన్ వివరించాడు. ఒత్తిడి పరిస్థితుల్లో కూడా తిలక్ తడబడడని, వికెట్ల మధ్య చక్కగా పరుగులు తీస్తూ ఆటను ముందుకు నడిపించగలడని ప్రశంసించాడు. స్వీప్ షాట్‌లో అతడికి ప్రత్యేక నైపుణ్యం ఉందని, మధ్య ఓవర్లలో జట్టును బలంగా నిలబెట్టగలడని అభిప్రాయపడ్డాడు. ఆసియా కప్ ఫైనల్‌లో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన తిలక్ 69 పరుగులతో అజేయంగా నిలిచి టీమిండియా విజయానికి కీలక పాత్ర పోషించిన విషయం తెలిసిందే. శ్రేయస్ అయ్యర్ గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమవడంతో నాలుగో స్థానానికి ప్రధాన ప్రత్యామ్నాయంగా తిలక్ వర్మే ఉత్తమమని ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. సిరీస్‌కు శుభ్మన్ గిల్ గాయం కారణంగా దూరమవ్వగా, కేఎల్ రాహుల్ నాయకత్వ బాధ్యతలు చేపట్టనున్నాడు. రిషభ్ పంత్ కూడా చాలా కాలం తర్వాత జట్టులోకి తిరిగి వచ్చాడు. రవీంద్ర జడేజా పునరాగమనం జరగగా, రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా అవకాశం లభించింది. ఈ నేపథ్యంలో యువ ఆటగాడు తిలక్ వర్మపై అందరి దృష్టీ నెలకొంది. ఇక దక్షిణాఫ్రికాతో జరిగే ఈ సిరీస్‌లో తిలక్ వర్మకు నాలుగో స్థానంలో అవకాశమిస్తే, అతడు దాన్ని సద్వినియోగం చేసుకుని దీర్ఘకాలికంగా ఆ స్థానానికి స్థిరపడే అవకాశం ఉందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

# కాబోయే భర్తకూ అనారోగ్యం..

## - పలాశ్ ముచ్చల్ ఆసుపత్రిలో చేరిక

**వేద న్యూస్ డెస్క్:**



భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వివాహం చివరి నిమిషంలో వాయిదా పడిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆమె తండ్రి శ్రీనివాస్ గుండె సంబంధిత సమస్యతో ఆసుపత్రిలో చేరడం వల్ల పెళ్లిని నిలిపివేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వ్యవహారంలో మరో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. స్మృతి కాబోయే భర్త, సంగీత దర్శకుడు పలాశ్ ముచ్చల్ కూడా అనారోగ్యానికి గురయ్యారు. సంగీత్ కార్యక్రమాలు పూర్తయ్యాక జరిగిన హడావుడి మధ్య పలాశ్‌కు వైరల్ ఇన్ఫెక్షన్‌తో పాటు తీవ్రమైన ఆమ్లత సమస్య పెరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే ముంబైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. పరీక్షల అనంతరం చికిత్స అందించిన వైద్యులు, పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని తెలిపారు. కొన్ని గంటల చికిత్స అనంతరం పలాశ్ ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# ఆర్‌బీఐ జోక్యం..

## - పతనాన్ని దాటి మళ్లీ బలపడిన రూపాయి

**వేద న్యూస్ డెస్క్:**



అమెరికా కరెన్సీతో పోలిస్తే భారత రూపాయి తాజాగా కొంత మేర బలపడింది. సోమవారం ఉదయం ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి 26 పైసలు బలపడి 89.14 స్థాయికి చేరింది. గత వారం ముగింపులో నమోదైన పతనం తర్వాత ఇది గణనీయమైన పునరుత్థానం గా మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల వరుసగా బలహీనపడుతూ చరిత్రలోనే అత్యల్ప స్థాయి 89.49 వరకు దిగజారిన రూపాయిని నిలబెట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్కెట్లో చురుకైన జోక్యం చేసుకుంది. విదేశీ కరెన్సీ నిల్వల ఉపయోగంతో డాలర్ అమ్మకాలు జరిపిన ఆర్‌బీఐ చర్యల వల్ల రూపాయి పతనం ఆగిపోయి తిరిగి బలపడిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. విదేశీ పెట్టుబడులు భారీగా వెనక్కి వెళ్లడం, భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడం గతంలో రూపాయి బలహీనతకు కారణాలయ్యాయి. అయితే ఇప్పుడు ఆర్‌బీఐ గట్టి చర్యలు తీసుకోవడంతో మార్కెట్లలో కొంత స్థిరత్వం కనిపిస్తోంది. ఇకపై రూపాయి 89.20 నుంచి 90.00 మధ్య స్థాయిలో ఊగిసలాడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రూపాయి బలపడిన నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు కూడా లాభాలతోనే ట్రేడింగ్ ప్రారంభించాయి. పెట్టుబడిదారుల్లో నమ్మకం కొంత మేర పునరుద్ధరించబడిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే అంతర్జాతీయ పరిస్థితులు, విదేశీ పెట్టుబడుల దిశపై ఆధారపడి రాబోయే రోజుల్లో రూపాయి దిశ నిర్ణయమవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# దశాబ్దాల పాటు వెండితెరను ఏలిన ధర్మేంద్ర ఇకలేరు..



**వేద న్యూస్ డెస్క్:**

భారత సినిమా చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యాయం లిఖించిన బాలీవుడ్ లెజెండరీ నటుడు ధర్మేంద్ర సోమవారం ఉదయం కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతో గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, కుటుంబ సభ్యుల సమక్షంలో తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త వెలువడగానే బాలీవుడ్ నుంచి ట్వీటర్, ఇన్‌స్టాగ్రామ్, సినిమా పరిశ్రమ వర్గాల వరకు విషాద ఛాయలు కమ్ముకున్నాయి. 1958లో 'దిల్ భీ తేరా హమ్ భీ తేరే' చిత్రంతో సినీ ప్రస్థానం మొదలుపెట్టిన ధర్మేంద్ర, ఆ తర్వాత దాదాపు ఐదు దశాబ్దాల పాటు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించారు. 'షోలే', 'చుప్కే చుప్కే', 'ధర్మ్ వీర్', 'సీతా ఔర్ గీత', 'యాదోం కి బారాత్' వంటి ఎన్నో సూపర్ హిట్లు, క్లాసిక్ చిత్రాలతో ఆయన బాలీవుడ్‌ను ఊపేశారు. తెరపై ఆయన చూపిన శౌర్యం, మేనరిజమ్, పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ కారణంగా అభిమానులు ప్రేమగా "బాలీవుడ్ హీ-మాన్" అని పిలిచేవారు. ధర్మేంద్ర నటన కేవలం వినోదానికే పరిమితం కాలేదు. కుటుంబ విలువలు, సామాజిక అంశాల్ని ప్రతిబింబించిన ఎన్నో చిత్రాల్లో ఆయన పాత్రలు ప్రేక్షకులను ఆలోచింపజేశాయి. నటుడిగా మాత్రమే కాదు, నిర్మాతగా, రాజకీయ నేతగా కూడా ఆయన ప్రయాణం సాగించారు. ఆయన చివరిగా నటించిన చిత్రం 'ఇక్కీస్' త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. పరమవీర చక్ర పురస్కార గ్రహీత లెఫ్టినెంట్ అరుణ్ ఖేతర్‌పాల్ జీవిత కథ ఆధారంగా రూపొందిన ఈ చిత్రంలో ఆయన కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ధర్మేంద్ర మరణంతో భారత సినీ పరిశ్రమ ఒక గొప్ప యుగానికి వీడ్కోలు చెప్పినట్లయ్యింది. ఆయన అందించిన సేవలు, సంపాదించిన అభిమాన ప్రేమ చిరకాలం నిలిచిపోతాయని సినీ ప్రముఖులు నివాళులు అర్పిస్తున్నారు.

# ప్రయాణ భద్రతకు ఆయుధం..

## - టూర్‌లో తోడు నిలిచే ట్రావెల్ ఇన్సూరెన్స్

**వేద న్యూస్ డెస్క్:**



ఇప్పటి కాలంలో దేశంలోగానీ, విదేశాల్లో గానీ ప్రయాణాలు అనేవి సాధారణమైపోయాయి. ఉద్యోగ అవసరాలు కావొచ్చు, చదువు కావొచ్చు, విహారయాత్రలు కావొచ్చు.. కారణం ఏదైనా ప్రయాణం అంటే ఖర్చుతో కూడిన వ్యవహారమే. అలాంటి సమయంలో అకస్మాత్తుగా వైద్య అత్యవసర పరిస్థితులు, ప్రయాణ రద్దులు, సామాన్లు పోయే ఘటనలు, పాస్‌పోర్ట్ మిస్సింగ్ వంటి సమస్యలు ఎదురైతే ఆర్థికంగా పెద్ద భారమే పడే అవకాశం ఉంటుంది. ఇలాంటి అనుకోని నష్టాల నుంచి రక్షణ ఇవ్వాలనే ఉద్దేశంతో తీసుకునే పథకమే ట్రావెల్ ఇన్సూరెన్స్. ఈ పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రయాణ సమయంలో ఎదురయ్యే వివిధ రకాల ఇబ్బందుల వల్ల వచ్చే ఆర్థిక నష్టాలను తగ్గించుకోవచ్చు. ప్రయాణంలో అకస్మాత్తుగా అనారోగ్యం వచ్చి ఆసుపత్రిలో చేరాల్సి వచ్చినా, విదేశాల్లో చికిత్స ఖర్చులు విపరీతంగా పెరిగినా, ఈ పాలసీ భరోసాగా నిలుస్తుంది. అలాగే విమానం ఆలస్యం అవడం వల్ల అదనంగా అయ్యే ఖర్చులు, ట్రిప్ మధ్యలో అర్ధాంతరంగా వెనుదిరగాల్సి వచ్చిన సందర్భాలు, లగేజీ లేదా పాస్‌పోర్ట్ పోవడం వంటి పరిస్థితుల్లోనూ ఈ బీమా రక్షణ కల్పిస్తుంది. పర్యటన ప్రారంభమైన సమయం నుంచి తిరిగి గమ్యస్థానానికి చేరుకునే వరకు ఈ పాలసీ అమల్లో ఉంటుంది. ఇది స్వల్పకాలిక భీమా కాబట్టి, నిర్ణీత కాలపరిమితి వరకే కవరేజీ అందిస్తుంది.

# మారుతి వ్యాఖ్యలపై చెలరేగిన వివాదం..

## - క్షమాపణలతో సద్దుమణిగిన పరిస్థితి



**వేద న్యూస్ డెస్క్:**

సోషల్ మాధ్యమాల్లో చిన్న విషయం కూడా పెద్ద చర్చగా మారుతున్న సమయంలో.. దర్శకుడు మారుతి చేసిన ఒక వ్యాఖ్య ఎన్టీఆర్ అభిమానుల ఆగ్రహానికి దారి తీసింది. 'రాజా సాబ్' కార్యక్రమంలో మాట్లాడుతూ మారుతి చేసిన వ్యాఖ్యలను కొందరు అభిమానులు తప్పుగా అర్థం చేసుకుని విమర్శలు గుప్పించారు. దీంతో నెట్టింట పలుచోట్ల ఆయనపై ట్రోలింగ్ కూడా మొదలైంది. కార్యక్రమంలో మారుతి మాట్లాడుతూ.. తన మాటలను సరదాగా అనగా, అవి పరోక్షంగా ఎన్టీఆర్‌ను ఉద్దేశించాయని కొందరు ప్రచారం చేశారు. దీం తో ఎన్టీఆర్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్ మాధ్యమాల్లో నిరసన తెలిపారు. పరిస్థితి తీవ్రతను గమనించిన మారుతి వెంటనే స్పందించారు.

# మళ్లీ చెలరేగిన గాసిప్ జోరు. .

## - ధనుష్ - మృణాల్ సంబంధంపై నెట్టింట హాట్ చర్చ



**వేద న్యూస్ డెస్క్:**

టాలీవుడ్‌లో వరుస విజయాలతో మంచి గుర్తింపు సంపాదించిన నటి మృణాల్ ఠాకూర్ మరోసారి తన వ్యక్తిగత జీవితం కారణంగా వార్తల్లో నిలిచింది. సీరియల్స్‌తో కెరీర్‌ను మొదలుపెట్టిన ఆమె జెర్సీ రీమేక్‌తో సినీరంగంలోకి అడుగుపెట్టి, తర్వాత సీతారామం, హాయ్ నాన్న సినిమాలతో ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. అయితే ఈసారి సినిమాల కంటే.. తమిళ స్టార్ హీరో ధనుష్‌తో ఆమె పేరును జోడిస్తూ జరుగుతున్న చర్చలే ఎక్కువగా హడావుడి చేస్తున్నాయి. ధనుష్ తన భార్య ఐశ్వర్యతో విడాకులు తీసుకున్న తర్వాతే ఈ ఇద్దరి మధ్య సంబంధం ఉందంటూ సోషల్ మీడియాలో ప్రచారం మొదలైంది. గతంలో ఈ పుకార్లపై మృణాల్ స్పష్టంగా స్పందిస్తూ.. తనకు ధనుష్‌కు మధ్య ఎలాంటి ప్రేమ సంబంధం లేదని కొట్టిపారేసింది. అయినప్పటికీ రూమర్లు మాత్రం ఆగడం లేదు.